తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

సోమవారం
25 ఆగస్టు 2025

పేజీలు : 10

Follow :



## ఇళ్లపైనే మృత్యుపాశాలు

### చర్లగార్లపాడు కర్రెన్న ఇళ్లపై వేలాడుతున్న విద్యుత్ లైన్



**మల్దకల్ ఆగస్టు 24 (జనంసాక్షి)** గద్వాల జిల్లా మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామంలోని దళిత కర్రెన్న ఇంటిపై గత కొన్ని సంవత్సరాలు నుండి విద్యుత్ తీగలు ఇంటిపైన విద్యుత్ లైన్ వెళ్లడంతో ప్రమాద భరితంగా మారింది. ఇంట్లో మధ్యన విద్యుత్ తీగలు వెళ్లడంతో ప్రమాదాలు చోటు చేసుకునే ప్రమాదం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు బాధితులు ఆరోపి స్తున్నారు.

విద్యుత్ తీగలు తీసివేసి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్ప టికీ వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని బాధితులు తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోని విద్యుత్ లైనింగ్ తీసివేయాలని ఉన్నప్పటికీ గ్రామ సర్పంచ్ దళితులపై వివక్ష చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పట్టించుకోలేదని బాధితుడు కర్రన్న వాపోయారు. ఇప్పటికి ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని ఒకవేళ జరగరాని సంఘటనలు జరిగితే ఎవడు బాధ్యులని ఆయన ప్రశ్నించారు. వెంటనే అధికారులు స్పందించి దళిత కర్రన్న ఇంటిపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉంది.

### నూతన గ్రామ పంచాయతీ భవనానికి

## మంత్రి సీతక్క భూమి పూజ

పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట, ఆగస్టు 24 (జనం సాక్షి) :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం కల్ములోని పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నట్టువంటి గ్రామ పంచాయతీ భవనానికి రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదివారం భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోం దని, అమ్రాబాద్ మండలంలోని తుర్కపల్లి గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేయడం జరిగిందని, పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం తదితర పథకాలను అమలు చేస్తున్నామన్నారు.



## వెల్దండ జైపాల్ రెడ్డిని పరామర్శించిన మంత్రులు సీతక్క, వాకిటి శ్రీహరి



**ఉప్పునుంతల, ఆగస్టు 24 (జనం సాక్షి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పిఏ) వెల్దండ జైపాల్ రెడ్డిని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్థానిక శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ పరామర్శించారు. జైపాల్ రెడ్డి తండ్రి అకాల మరణం విషయం మంత్రులు, ఎమ్మెల్యే తెలుసుకొని వారి స్వగ్రామం అయిన ఉప్పునుంతల మండలం తిరుమలా పూర్ గ్రామానికి ఆదివారం చేరుకొని వెల్దండ జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామ చంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్దండ రామచంద్రారెడ్డి అకాల మరణం చాలా బాధాకరమని, వారి కుటుంబానికి ప్రాగడ సానుభూతి తెలియ జేస్తున్నామని అన్నారు. ఆ దేవుడు ఆశీస్సులు ఆ కుటుంబానికి ఉండాలని, ప్రభుత్వపరంగా కుటుంబానికి అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ చైర్మన్ పరమేశ్వర్‌కు ఎంపీ చామల పరామర్శ



**చేర్యాల ఆగస్టు 24 (జనంసాక్షి):** చేర్యాల రెవె న్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ రామగల్ల పరమే శ్వర్ సోదరుడు ఆర్. అంజయ్య (60) ఇటీ వల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకు న్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి రామగళ్ల అంజయ్య నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంజయ్య మృతి పట్ల దిగ్బంది వ్యక్తం చేసి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## జోరుగా వినాయక ప్రతిమల అమ్మకాలు

- ఖర్చుకు వెనకాడని నిర్వాహకులు
- ఒక్కో విగ్రహం 50 నుంచి 50 వేల ధర
- విశేష రూపాల్లో వినాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ సారి గతంలో ఎప్పుడు లేనంతగా వినాయక ప్రతిమలు అమ్ముడు పోతున్నాయి. ఫీటు నుంచి 15 ఫీట్ల ఎత్తు వరకు విగ్రహాలను విక్రయిస్తున్నారు. నిర్వాహకులు ఖర్చుకు వెనుకాడడం లేదు. చిన్నలు పెద్దలు వరుసకట్టి విక్రయ కేంద్రాలను సందర్శిస్తూ విశేష రూపాల్లో ఉన్న వినాయక ప్రతిమలను వారికి నచ్చిన విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. ఈ సారి పట్ట ణంలో వినాయక విగ్రహాల కేంద్రాలు 15కు పైగా వెలిశాయి. ఈ విక్రయ కేంద్రం చూసిన కొనుగోలు దారులతో కిటకిట లాడుతున్నాయి. వినా యక విగ్రహ ప్రతిష్ఠకు ఇంకా 4 రోజుల సమయం ఉన్న నిర్వాహకులు తమకు నచ్చిన విగ్రహాల కోసం ఆరాట పడుతున్నారు. కాగా పట్టణంలో ఈ సారి ఫ్రెండ్స్ మూర్టికార్‌లో విశేష రూపాలు, ఆకర్షణీయ విగ్రహాలు ఉండడంతో ఆకెంద్రానికి విగ్రహాలు కొనేందుకు నిర్వాహకులు తరలిపోతున్నారు.






## రెస్టారెంట్‌ను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో ఆగస్టు 24 జనంసాక్షి**

హైదరాబాద్ మహానగరం నిజాంపేట వసంత్ నగర్ కాలనీలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి "అరిటాకు కిచెన్" రెస్టారెంట్లును ఆదివారం ప్రారంభించారు. కృష్ణ, నవీన్, తిలక్ అనే యువకులు ఈ అరిటాకు కిచెన్ అను రెస్టారెంట్ ఏర్పాటు చేసుకున్నారని, నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు అన్నిపుచ్చుకుంటూనే ఇలాంటి స్వయం ఉపాధి అవకాశాలపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మణిగిల్ల తిరుపతిరెడ్డి, ఆర్యభవన్ శ్రీను, కొత్తకోట శేఖర్, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణానికి.. వినతిపత్రం

**పాపన్నపేట,ఆగస్టు 24 (జనంసాక్షి) :** ప్రధాన రహదారి విస్తరణ,వంతెన వద్ద తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఆదివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు వినతి పత్రం అందజేశారు. పాపన్నపేట నుండి కొంపల్లి వరకు పది కిలోమీటర్ల సింగిల్ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని,అనేక మూల మలుపులు ఉండడం,మండల కేంద్రానికి రాకపోకలు సాగించే ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని,కొత్తపల్లి వంతెన వద్ద పెండింగ్ లో ఉన్న అనుసంధాన తారు రోడ్డు నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈసందర్భంగా మెదక్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి,పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి,బాబర్,శ్రీనివాస్ ఉన్నారు.



# రాజాపూర్ బిజెపి మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**రాజాపూర్, ఆగస్టు,24(జనంసాక్షి) :** మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో సాయిబాబా మందిర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బీజేపీ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో, రాజాపూర్ మండల పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షుడు ఆనంద్, ప్రదాన కార్యదర్శులుగా రాజు, మదు, కోషాధికారిగా బాలాగౌడ్, వివిధ శాఖల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న వైఫల్యాలను ప్రతి గ్రామంలో, ప్రజల్లోకి తీసుకొని పోవాలని, ప్రతి కార్యకర్తకు సూచించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తేనే నాయకులు అవుతారని, పార్టీ లో పదవులు తీసుకొని ఇంట్లో కూర్చుంటే రాజాకీ యంగా ఎదగలేరని అన్నారు. గత పదిసంవత్స రాలు కేంద్రం నిదులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ పార్టీ మేము చేస్తున్నామని చెప్పుకునే సిసి రోడ్లు, పాఠశాలల నూతన భవనాలు, గ్రామాలను కలుపుతూ వేసే బీటీ రోడ్లు అన్ని కేంద్రం నిధులతోనే జరుగుతున్నాయని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకొని పోతేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని బీజేపీ జిల్లా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాపోతుల. శ్రీనివాసన్ గౌడ్, ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, అశోక్, వనపర్తి నర్సింలు, మండల అధ్యక్షుడు ఆనంద్, శేఖర్ గౌడ్, రాజేష్, నర్సింహులు, ఆదిత్య, లక్ష్మణ్, పల్లె శేఖర్ తదిరులు పాల్గొన్నారు.

## గుడికాడి లింగంగౌడ్ ఆర్థికసాయం



**చిన్న శంకరంపేట్ ఆగస్టు 24 (జనం సాక్షి)**

మండలంలోని మల్లుపల్లి గ్రామనికి చెందిన బిజెపి కార్యకర్త గురుచరణ్ తల్లి మాడబోయిన పోచమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు గుడికాడి లింగం గౌడ్ 5000/- రూపా యలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యకరంలో బీజేపీ జిల్లా నాయకులు భాగగౌని సురేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి జగ్గారి బాబు, కార్యకర్తలు గొల్ల శ్రీను, గొల్ల మహేష్, కుంట శేఖర్, గుండబోయిన చింటూ,గ్రామస్థులు గొల్ల దశరథం, బీమారి యాదగిరి, గొల్ల సందీప్, మాడబోయిన మహేష్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి జెండా దిమ్మె నిర్మాణానికి భూమి పూజ



**అచ్చంపేటరూరల్ ఆగస్టు 24 (జనంసాక్షి):**

పట్టణంలోని మహేంద్ర నగర్ కాలనీ 7వ వార్డులో పట్టణ శాఖ వారి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ జెండా దిమ్మె నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు అమర్ మాట్లాడుతూ మహేంద్ర నగర్ కాలనీలో గత రెండు మున్సిపల్ ఎన్నికలలో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ గాని, తదనంతరం పురపాలక పగ్గాలు చేపట్టినకాంగ్రెస్ పార్టీ గాని అభివృద్ధి చేయకుండా కాలయాపన చేశాయని అన్నారు. గత సంవత్సరాల నుండి అచ్చంపేట పట్టణంలోని కాలనీలలో ఏడతెరపు లేని వర్షాల వల్ల కాలనీలోని రోడ్లు జలమయమై బురద గుంటలతో నిండిపోయాయని అలాగేతీవ్రమైన విద్యుత్ సమస్య కాలనీలో ఉందని తెలిపారు.

రాబోయే మున్సిపల్ ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ఆధ్వర్యంలో అచ్చంపేట మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరవేస్తామని సత్తా చాటుతామని వ్యక్తం చేశారు. ఏడవ వార్డును బిజెపి పార్టీ కైవసం చేసుకుం టుందని కాలనీలో బిజెపి పార్టీ పట్ల నమ్మకం విశ్వాసం ఏర్పడిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట పట్టణ అధ్యక్షులు గండు శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు ముక్తలా రేణయ్య, శ్రీను నాయక్, చందులాల్ చౌహాన్, జిల్లా నాయకురాలు తేజస్విని, బీజే వైఎం పట్టణ అధ్యక్షులు శివ చంద్ర గౌడ్ , పట్టణ నాయకులు మోతే లక్ష్మణ్, భాస్కర్, నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం గద్దె దిగిపోవాలి



**– మాజీ జెడ్పి వైస్ చైర్మన్ రాగుల సారయ్య**

**నంగునూరు, ఆగస్టు 24 (జనం సాక్షి)**

రైతులకు యురియా ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం దిగిపోవాలని, రైతుల గొడవ పడుతూ ఉంటే సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాలనను గాలికి వదిలేసి ఏం చేస్తాఉన్నారు అని మాజీ జెడ్పి వైస్ చైర్మన్ రాగలసారయ్య మండిపడ్డారు. నంగునూర్ మండలం పాలమాకుల గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమాకుల రైతు వేదిక ముందు తెల్లవారుజాము నుంచి రైతులు యూరియా గురించి క్యూ లైన్లో 800 మంది ఉంటే కేవలం 400 మాత్రమే ఇస్తున్నారని, ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణు చక్రవర్తి యాదవ్ ,అనగోని పర్శరాములు గౌడ్, బెదురు తిరుపతి, ,ఏల్పుల ఐలయ్య యాదవ్, కుమార స్వామి, బి ఆర్ ఎస్ వి నాయకులు చింటు గౌడ్, సాగర్, సాయి గౌడ్,చిన్న ,సోహేల్, తదితరులు పాల్గొన్నారు.

**పోలీసులను పెట్టి యూరియా అమ్మకం సిగ్గుచేటు**

**- సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్**

**కొమురవెల్లి (జనం సాక్షి)**

పోలీసులను పెట్టి రాష్ట్ర ప్రభుత్వం యూరియా అమ్మకాలు జరపడం సిగ్గుచేటని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ విమర్శించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ పహారాల నడుమ యూరియా అమ్మకాలు జరపడం రైతులను అగౌరవ పరిచినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో యూరియాను ఇద్దరు ఎస్ఐలు 20 మంది కానిస్టేబుళ్ల బందోబస్తు నడుమ అమ్మకాలు జరపడం బాధాకరం అన్నారు. రైతులు యూరియా బస్తాల కొరకు రైతు వేదిక దగ్గర చిట్టి రాసిస్తేనే దుకాణంలో బస్తాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందన్నారు. ఇందుకేనా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు హరిగోస పడుతున్నారని, రైతు కష్టాలను పట్టించుకునే నాథుడే లేడన్నారు. రైతాంగానికి సరిపడా యూరియా ఇవ్వడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, వచ్చే ఎన్నిక ల్లో రైతులే ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతారన్నారు. తక్షణమే మండలంలో యూరియా కొరతను అరికట్టి ,రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను ఏకం చేసి ఆందోళన నిర్వహి స్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తేలు ఇస్తారి, కర్రోల ఎల్లయ్య, తాడూరి భరత్ కుమార్, సున్నం యాదగిరి, శ్రావణ చారి, నవీన్ తదితరులు పాల్గొన్నారు



# నాగర్ కర్నూల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**ఉపాధ్యక్షుడిగా ఊరుకొండ మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు**






**ఉర్కొండ, ఆగస్టు 24 (జనం సాక్షి)**
నాగర్ కర్నూల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పైకాభవన్లో ఆదివారం అసోసియేషన్ పదవీ కాలం ముగియడంతో తిరిగి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు హనీఫ్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ పరిశీలకులుగా చిన్న వీరయ్య,స్పోర్ట్స్ పరిశీలకులుగా జిల్లా డి వై ఎస్ ఓ అమర్ హాజరయ్యారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పోచప్ప ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహిం చారు. పోటీలో ఎవరు నామినేషన్ వేయకపోవడంతో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి పోచప్ప ప్రకటించారు. ఆనంతరం జిల్లా నూతన అధ్యక్షులుగా వంకేశ్వరం నిరంజన్, ఉపాధ్యక్షులుగా ఊరుకొండ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పశ వెంకటేష్, సహాయ కార్యదర్శిగా వీరప్ప వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, కోశాధికారిగా సత్యనారాయణ వ్యా యామ విద్య ఉపాధ్యాయులను ఎన్నుకున్నారని ఎలక్షన్ హనీఫ్ తెలియజేశారు. ఎన్నికలకు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, నాగర్ కర్నూల్ డివిజన్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త యాదగిరిరావు, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి, జిల్లా ఖోఖో అసోసియేషన్ ఇంచార్జ్ సామ రమేష్, పిఈటిలు రవికుమార్, సత్యనారాయణ, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ బి. రాజన్ గౌడ్, కృష్ణ, మాజీ కౌన్సిలర్ ఆలూరి నరేందర్, క్రీడాకారులు శ్రీశైలం, ఆనంద్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు పేట క్రీడాకారులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
రాష్ట్ర స్థాయి సుబ్రతో ఫుట్ బాల్ కప్ పోటీలకు నారాయణపేట క్రీడాకారులు బయలు దేరారు. నారాయణపేట జిల్లా ఎస్‌జిఎఫ్ అండర్ 15, అండర్ 17 బాలుర జట్లు ఈ నెల 24 నుండి 26 వరకు రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనడానికి బయదేయి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, పిడిలు రవి కుమార్, రామ్మోహన్, బాల రాజ్, ఆంజనేయులు, సత్యంలు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ఎన్నిక



**కొత్తపల్లి, ఆగస్టు 24 (జనంసాక్షి) :** కొత్తపల్లి మండలంలోని భూనీడ్ గ్రామంలో వెలసిన శ్రీ భూనీటి ఆంజనేయస్వామి ఆలయ కమిటీనీ ఆదివారం గ్రామస్తులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రతి సంవత్సరం ఆలయ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా అధ్యక్షుడు కొత్తూరు హన్మంతు రెడ్డి ఉపాధ్యక్షులుగా మంగలి నాగరాజు, నీరేటి శ్రీను కోశాధికారి హన్మంతు యాదవ్, సలహాదారుడు మొన్నయ్య చారిలను గ్రామస్తులు ఎన్నుకున్నారు.

## రేపు క్యాన్సర్ నిర్ధారణ, చికిత్సా శిభిరం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 (జనం సాక్షి):**
నారాయణపేట పట్టణంలో ఈ నెల 26న లైన్స్ క్లబ్,రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి జయంతి సందర్భంగా ఉచిత కేన్సర్ నిర్ధారణ,చికిత్సా శిబిరం నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ ప్యాట్రాన్ హరినారయన భత్తడ్,రెడ్ క్రాస్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. హైద్రాబాద్ ఎం ఎన్ జే కేన్సర్ ఆస్పత్రి డాక్టర్లచే శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పదవీ చ్యుతి బిల్లుపై విపక్షాల అభ్యంతరం అర్ధరహితం

**- బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 (జనం సాక్షి):**



అవినీతి కేసులో 30 రోజులు జైలుకు వెళితే ప్రధాని, సిఎంతో సహా మంత్రులు పదవీ కోల్పోయే కేంద్రం తెచ్చిన బిల్లుపై విపక్షాలు చేస్తున్న అభ్యంతరాలు అర్ధరహితం అని నారాయణ పేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 50 గంటల పాటు అరెస్టయిన ఒక ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగం పోతుందని అలాంటిది ఒక పిఎం, సిఎం, మంత్రులు పదవి నుంచి దిగిపోకుండ ఎలా ఉంటారని అన్నారు. తప్పు చేస్తే ఎవరినైనా తొలగించే బిల్లును వ్యతిరేకించడం అంటే పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయిన విపక్షాల నాయకులు అవినీతి నుంచి తప్పించుకోవడానికే బిల్లును వ్యతిరేక్తిన్నారని అన్నారు. ఈ బిల్లును ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే దేశవ్యాప్తంగా విపక్షాల ప్రజా ప్రతినిధులు పదవులు కోల్పోతారని అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లుతో కక్ష సాధింపుకు పాల్పడుతోందని విమర్శించడం అర్ధరహితమని అన్నారు. ఈ బిల్లును అందరూ స్వాగతించాలనీ కోరారు.



## ఏబీవీపీ ఆధ్వర్యంలో రిక్వెస్ట్ బస్ స్టాప్

**ఉప్పునుంతల, ఆగస్టు 24 (జనం సాక్షి)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఉప్పునుంతల మండల కేంద్రంలోని పీఎంసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థుల కోరిక మేరకు ఏబీవీపీ ఏర్పాటు చేయడం జరిగిందని ఏబీవీపీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థి విద్యార్థినీలు ఉపాధ్యాయులు బస్ స్టాప్ కిలోమీటర్ దూరంలో ఉండడం వలన చాలా ఇబ్బందులకు గురవుతున్నారని దయచేసి ఆర్టీసీ ఉద్యోగులు గమనించి ఈ రిక్వెస్ట్ స్టాప్ దగ్గర బస్సులు ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు భాను జే. చరణ్ కే.చరణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ పేట వాగులో కొండచిలువ లభ్యం



**రేవల్లి, ఆగస్టు 23 (జనంసాక్షి) :** గోపాలపేటలోని వాగులో ఆదివారం చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి వలకు కొండ చిలువ చిక్కుకున్నది. ఇట్టి విషయాన్ని సాగర్ స్నేక్ సోసైటీ వ్యవస్థాపకుడు కృష్ణ సాగర్‌కు తెలపడంతో వారు అక్కడికి చేరుకొని ఆ కొండచిలువను పట్టుకుని వనపర్తి అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారిని స్వప్న, గోపాలపేటకు చెందిన జయరాం, భరత్, వల్లూరు తదితరులు పాల్గొన్నారు.

## అ'పూర్వ' సమ్మేళనం



**మల్దకల్ ఆగస్టు 24 (జనంసాక్షి) :** తాము చదివిన పాఠశాలను మరిచిపోకుండా మళ్లీ అదే పాఠశాలలో అందరు మిత్రులు కలుసుకుని ఒకరి యోగక్షేమాలు ఒకరు తెలుసుకొని ఎంతో సంతోషపడిన క్షణాలివి మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998 99 సంవత్సరములో 10వ తరగతి చదివిన బ్యాచ్ పూర్వవిద్యార్థిని,విద్యార్థులు ఆదివారం పాఠశాలలో వారి ఉపాధ్యాయుల సమక్షంలో కలుసుకొని వారి యోగక్షేమాలు తెలుసుకు న్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు తిరుమల్ రెడ్డి,ఈదన్న,రజినీకాంత్,వీరేష్, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పిఏని పరామర్శించిన మాజీ ఎంపిటిసి

**ఉర్కొండ ఆగస్టు 24 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిఎ జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్ర రెడ్డి శనివారం రోజున పరమపదించారు. ఆదివారం ఉర్కొండ మండల జకినాలపల్లి మాజీ ఎంపీటీసి పోలేతో పాటు మండల నాయకులు జైపాల్ రెడ్డిని కలిసి పరామర్శించి వారి తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# ప్రజా దర్బార్‌కు అనూహ్య స్పందన

**మెదక్, ఆగస్టు 24 (జనం సాక్షి):**
నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కారం కోసం ఆదివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో ముఖాముఖి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల నుండి స్వయంగా సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారం కోసం అధికారులకు ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకొని వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని అప్పటికప్పుడే సమస్యల పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ నియోజకవర్గంలో చేయడం జరిగిందని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరి సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మండల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి







**వనపర్తి బ్యూరో, ఆగస్టు 24 (జనంసాక్షి)**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక ఖాయం వద్ద నివాళులు అర్పించారు. హైదరాబాద్ హిమయత్ నగర్ లో మఖ్దుమ్ భవన్‌లో సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయం వద్ద వారు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నిబద్ధతతో పనిచేసే నాయకులు కొందరే ఉంటారని అలాంటి నిబద్ధతగల నాయకులలో ఒకడైన సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగష్టు 24 (జనం సాక్షి):**
పాలమూరు రెడ్డి సేవా సమితి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆధ్వర్యంలో దివంగత నేత సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభను రాజా బహదూర్ రెడ్డి కన్వెన్షన్ సెంటర్ నందు ఆదివారం నాడు నిర్వహించి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తూము ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి బీద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కార్మిక కర్షక రైతు కూలీల బాగోగులకై అహర్నిశలు శ్రమించారని తెలిపారు. సుధాకర్ రెడ్డి నైతిక విలువలతో కూడిన రాజకీయాలతో రాణించి పార్లమెంటు సభ్యులుగా సిపిఐ ప్రధాన కార్యదర్శిగా ఉన్నతమైన పదవులను అలంకరించి అందరి అభిమానాలు చూరగొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్‌రెడ్డి, కోశాధికారి మల్లు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, ప్రచార కార్యదర్శి సురేందర్ రెడ్డి, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి సభ్యులు కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

**సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళులు**

**చేర్యాల ఆగస్టు 24 (జనంసాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్గొండ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పార్థీవదేహాన్ని ఆదివారం సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌లో సిద్దిపేట జిల్లా నాయకులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కనుకుంట్ల శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, కిష్టపురం లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, ధూల్మిట్ట మండల కన్వీనర్ వలబోజు నర్సింహాచారి, తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర సమరయోధులు మజ్జిగ ఈశ్వరయ్యకు ఘన నివాళి

**అల్లాదుర్గం ఆగస్ట్ 24 (జనంసాక్షి)**
అల్లాదుర్గం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు మజ్జిగ ఈశ్వరయ్య(96) శనివారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా ఆదివారం విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చి ఆయనకు ఘనంగా నివాళులర్పించి, ఆయన కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతి చెందిన స్వతంత్ర సమరయోధుని అంతిమయాత్ర లో భారీ సంఖ్యలో వివిధ గ్రామాల ప్రజానీకం, నాయకులు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన పార్థివ దేహంపై జాతీయ జెండాను ఉంచి తుది వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డ్ మెంబర్ మాజీ ఎంపీపీ కాశీనాథ్, అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు, కాగితంపల్లి మాజీ సర్పంచ్ బేతయ్య, శివరాం రాథోడ్, వివిధ పార్టీ నాయకులు, పలువురు పాత్రికేయులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళ కనబడడం లేదు

**- మిస్సింగ్ కేసు నమోదు**

**చిన్న శంకరం పేట ఆగస్టు 24 (జనం సాక్షి)**



శంకరంపేట మండల పరిధిలోని చందాపూర్ గ్రామానికి వాళ్ల చెల్లెలి దగ్గరికి చింతల కవిత గ్రామం పరికిబండ మండలం మనోహరాబాద్ జిల్లా మెదక్ వచ్చింది తేదీ21/8/2025నాడు వచ్చింది తరువాత రోజు నుండి ఇంట్లో నుండి ఎక్కడ పోయిందో తెలువక కనబడడం లేదు ఇట్టి విషయమై చిన్న శంకరంపేట్ పోలీస్ స్టేషన్ లో కనబడడం లేదని కవిత అన్న చింతల నగేశ్ర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎస్ఐ నారాయణ గౌడ్ మిస్సింగ్ కేస్ చేయడం జరిగింది. ఈమెకు మతిస్థిమితం సరిగా లేదు ఎక్కడైనా ఈ ఫోటోలు ఉన్న అమ్మాయి కనబడితే పోలీస్ స్టేషన్ శంకరంపేట ఫోన్ చేయగలరని, ఎస్సై ఫోన్ నెంబర్ 8712 657937, పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667894 ఈ నంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

## ముస్త్యాల కిష్టయ్యను పరామర్శించిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి

**చేర్యాల (జనంసాక్షి) ఆగస్టు 24 :** కాంగ్రెస్ నేత కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ముస్త్యాల కిష్టయ్య సతీమణి ముస్త్యాల సులోచన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని ఆదివారం సులోచన దశదిన కర్మ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సులోచన భర్త కిష్టయ్య, కుటుంబ సభ్యులను ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పరామర్శించారు. శోకతప్త హృదయులైన కుటుంబసభ్యులను ఓదార్చారు. కిష్టయ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోస ఇచ్చారు. సులోచనను స్మరిస్తూ గీతాలను ఆలపిస్తూ కళాకారులు నీరాజనం పలికారు. పిన్నింటి రత్నం కళా బృదాం స్మరిస్తూ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో, జెడ్పి ఫ్లోర్ లీడర్ గిరి కొండల్ రెడ్డి, మండల అధ్యక్షులు కొమ్మురవి,మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగ రావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఉడుముల భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అది శ్రీనివాస్, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం, ముదిరాజ్ సంఘం నాయకులు బోయిని రాజు, మాజీ ఎంపీటీసీ పల్లె కనకయ్య పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై సులోచనకు నివాళులర్పించారు.



# ఘనంగా చిలుముల కిషన్ రెడ్డి వర్ధంతి






**కౌడిపల్లి. ఆగస్టు24 (జనంసాక్షి)**
మెదక్ జిల్లా కౌడిపల్లిలో చిలుముల కిషన్ రెడ్డి, ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, తనయుడు చిలప్ చెడ్ మాజీ జెడ్పిటిసి శేషసాయి రెడ్డి, ఆధ్వర్యంలో కీ॥శే॥కిషన్ రెడ్డి, ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి,తో పాటు, ఆంధ్రప్రదేశ్ వైయస్సార్సీపి పార్టీ స్టేట్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి,తో పాటు ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం కౌడిపల్లిలో భవన నిర్మాణ కార్మికుల భవనం వద్ద ఆయన జ్ఞాపకార్థం బోర్ వేయించడం జరిగింది. చిల్పిచేడ్ మండల్ గౌతాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు చిరస్థాయిగా ఉండే విధంగా వాటర్ ప్లాంట్‌ను డొనేట్ చేయడం జరిగింది. కిషన్ రెడ్డి, జ్ఞాపకార్థం చిరస్థాయిగా ఉండే విధంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. ఆయన స్వగృహమైన కౌడిపల్లిలో ఆయన ఇంటి వద్ద పెద్ద ఎత్తున అభిమానులు పార్టీ కార్యకర్తలు ప్రముఖులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్. ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లూరి శ్రీనివాసరావు, కౌడిపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, దుర్గా రెడ్డి, రాజిరెడ్డి, చిన్నంరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, దుర్గా గౌడ్, మాటూరి శాఖయ్య, పుండరీకం గౌడ్, సత్యనారాయణ గౌడ్, పోల నవీన్, సందీప్, బెస్తా చిరంజీవి,గ్రామ పెద్దలు గ్రామస్తులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రమను గౌరవించే దేశాలలో మాత్రమే అభివృద్ధి




## సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు

**పటాన్చెరు ఆగస్టు24(జనం సాక్షి)**
శ్రమను గౌరవించే సంస్కృతి ఉన్న దేశాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయాని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ 40 వ వార్షికోత్సవ కార్యక్రమాల ముగింపు సందర్భంగా ఆదివారం జరిగిన కార్మిక కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం సభలో ముఖ్య అతిధిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఐటియు మాజీ ప్రధాన కార్యదర్శి, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి. రాఘవులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ ఒక ప్రయివేట్ పరిశ్రమలో ఒకే నాయకత్వంలో నిరంతరాయంగా 40 సంవత్సరాలు పాటు ఐక్యంగా కొనసాగడం అభినందనీయమన్నారు. సిఐటియు సిద్ధాంతాలకు లోబడి మొదటినుండీ కార్మికులను రాజకీయ చైతన్యం చేసుకుంటూ ప్రజాతంత్ర పనివిధానం ద్వారా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ అనేక అద్భుత విజయాలను సాదించిందని చెప్పారు. కేవలం తమ జీతభత్యాల కోసమే కాకుండా సామాజిక, సంఘీభావ కార్యక్రమాలలో సైతం చురుకుగా పాల్గొంటూ ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలిచిందని అభినందించారు. శ్రమను గౌరవించే దేశాలు అభివృద్ధి సాధించాయని, మనదేశ జనాభాలో 50 శాతంగా ఉన్న మహిళలు ఉత్పత్తిలో భాగస్వాములైతేనే నిజమైన అభివృద్ధి సాధించినట్లు అవుతుందన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు గమనిస్తే ముఖ్యంగా అమెరికా ట్రంప్ ప్రభుత్వం ఇటీవల అడ్డకోలుగా పెంచిన పన్ను టారిఫ్ ద్వారా ఎగుమతులపై ఆధారపడిన పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో ఉన్న సౌకర్యాలను నిలబెట్టుకోవడమే కష్టమౌతుందని తెలిపారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా చైతన్యవంతులైన శాండ్విక్ కార్మికులు మరింత ఐక్యంగా ముందుకు సాగాలని, మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

**జిల్లాలో సిఐటియు ఉద్యమ విస్తరణకు అండగా నిలిచిన శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్**

**- శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**

కార్మిక సంక్షేమంలో రాజీలేకుండా 4 దశాబ్దాల పాటు కార్మికులను ఐక్యంగా నెలబెట్టుకుని, 14 వేతన ఒప్పందాల ద్వారా అత్యధిక వేతనాలు, సౌకర్యాలు సాధించామని శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. కార్మికుల గృహవసతి, మెడికల్ ఇన్సూరెన్స్, గ్రాట్యుటీ సం??కి 21రోజులకు పెంచుకోవడం, రిటైర్మెంట్ వయసు 60 సం. లాంటి అనేక చట్టానికి మించిన సౌకర్యాలు కార్మికుల ఐక్య పోరాటాల ద్వారా సాధించామన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమలలో సిఐటియు యూనియన్లు ఏర్పడడానికి శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ సాధించిన విజయాలు తోడ్పాటును అందించాయని కొనియాడారు.

ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను కుటుంబ సభ్యుల వరకు విస్తరించడం శాండ్విక్ యూనియన్ ప్రత్యేకతగా అభివర్ణించారు. కుటుంబ ఆత్మీయ సమ్మేళనంలో కార్మిక కుటుంబాలు అత్యధిక సంఖ్యలో కదిలి రావడం 40 సం. యూనియన్ కృషికి నిదర్శనం అని చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత ఐక్యంగా మరిన్ని విజయాలు సాధించి మన ప్రయాణం గోల్డెన్ జూబ్లీ వైపుకు కొనసాగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్మిక కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం అత్యంత ఉత్సాహభరితంగా, ఆనందోత్సవాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు పి. పాండురంగా రెడ్డి, ఎమ్. మనోహర్, ఎ. వీరారావు, సదాశివరెడ్డి, సత్తిబాబు, కమిటీ సభ్యులు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెదక్ ఫోటో, వీడియో గ్రఫీ నూతన కార్యవర్గ ఎన్నిక

**- నూతన అధ్యక్షుడుగా పి. సురేందర్**



**మెదక్, ఆగస్టు 24 (జనం సాక్షి):**
మెదక్ మండల ఫోటో, వీడియో గ్రఫీ వెల్ఫేర్ అస్సోసియేషన్ 2025-2028 సంవత్సరంనకు నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కార్యవర్గ ఎన్నిక పదవులకు నేడు మెదక్ పట్టణంలోని న్యూ భారత్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎలక్షన్‌లో భాగంగా అధ్యక్ష, ప్రధాన, కోశాధికారి పదవులకు పి. సురేందర్,హరిష్,తొగిట శ్రీకాంత్‌లు ఒక ప్యానల్‌గా, బస్వరాజ్, బోయిని శ్రీకాంత్, శశివర్ధన్ రెడ్డి ఒక ప్యానల్‌గా ఏర్పడి ఎలక్షన్ నిర్వహించారు. ఈ ఎలక్షన్‌లో మొత్తం 131 ఓట్లు పోలవ్వాగా ఇందులో 2 ఓట్లు పరిగణలోకి రాక పోగ మొత్తం 129 ఓట్లుగా ఎలక్షన్ కమిటీ ప్రకటించగా ఇందులో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, పి.సురేందర్, హరీష్, తొగిట శ్రీకాంత్ వారి ప్యానల్ ఒక్క ఓటు తేడాతో గెలుపొందారు. ఈ ఎలక్షన్‌లో గెలుపొందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులను మెదక్ జిల్లా ఫోటో, వీడియో గ్రఫీ వెల్ఫేర్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్, ప్రధాన కార్యదర్శి బండ చంద్రశేఖర్, కోశాధికారి కూచన శ్రీధర్‌లు ఘనంగా శాలువాతో సత్కరించి,నియామక పత్రంను అందించి వారి సేవలను ఫోటో గ్రఫీ రంగానికి అందేలా కృషి చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, ఎన్నికల కమిటీ సభ్యులు నవ్య రామకృష్ణ,బాలాజీ ఫోటో స్టూడియో రామ కృష్ణ, మహేష్, రంజిత్ కుమార్‌లు మెదక్ మండలఫోటో గ్రాఫర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే సురవరం ప్రతాపరెడ్డి జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ

**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**




**శ్రీరంగాపూర్, ఆగస్టు 24 (జనం సాక్షి) :** తెలంగాణ భాషా సాంస్కృతిక మండల ఆధ్వర్యంలో ఆంధ్ర విద్యాలయం విద్య వ్యవస్థల వ్యవస్థాపక కార్యదర్శి కాలం కన్నం ముందు నడిచిన మేధావి సురవరం ప్రతాపరెడ్డి వనపర్తి మొట్టమొదటి ఎమ్మెల్యే గారి జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ తేదీ 25 ఆగస్టు 2025 రోజు 10:30కు దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం పుస్తకావిష్కరణ కర్త డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి సురవరం ప్రతాపరెడ్డి కుటుంబ సభ్యులు జిల్లాల మాధవరెడ్డి కుటుంబ సభ్యులు మేధావులు కవులు రచయితలు హాజరవుతారని వనపర్తి డిసిసిబి అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ తెలియజేశారు. కావున కాంగ్రెస్ పార్టీ మండల అనుబంధ కాంగ్రెస్ అధ్యక్షులు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు పట్టణ, సీనియర్ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి ఆర్థికసాయం

**- మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్**



**వెల్దండ ఆగస్టు 24 (జనంసాక్షి) :**వెల్దండ మండలంలోని కుప్పగండ్ల గ్రామ పంచాయతీకి చెందిన గుంటి వెంకటేష్‌కు కల్వకుర్తిలో రోడ్డు ప్రమాదం జరిగింది. అందుబాటులో ఉన్న కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్ కల్వకుర్తి గవర్నమెంట్ హాస్పిటల్‌లో వెంకటేష్‌ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించారు. కుటుంబ సభ్యులకు అత్యవసర నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. వారికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పంపించారు.

# పుట్టు పంచల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**వెల్దండ ఆగస్టు 24 (జనంసాక్షి) :**
నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో చెన్నారెడ్డి గార్డెన్లో రాచూరు మాజీ సర్పంచ్ పర్వతాలు మనవరాలు మనువళ్లు పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సత్యం, మాజీ వైస్ ఎంపీపీ జోగు వీరయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, యూత్ వింగ్ అధ్యక్షులు జంగిల్ యాదగిరి, యువ నాయకులు సిర్సనగండ్ల శేఖర్, పోలే అశోక్, కానుగుల జోగయ్య, మాజీ వార్డ్ మెంబర్ జంగిలి ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి, గండికోట రాజు శేఖర్, ఈదులపల్లి శ్రీనివాసులు నాయకులు కార్యకర్తలు బంధుమిత్రులు పాల్గొన్నారు.






# సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీరనిలోటు

**- జిల్లా ఉపాధ్యక్షుడు రామయ్య చారి**

**మానవపాడు ఆగస్టు 24 (జనం సాక్షి) :**
జోగులాంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండల పరిధిలోని కంచుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం హైదరాబాద్‌కు చేరుకుని మాజీ ఎంపీ, సిబిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జోగులాంబ జిల్లా ఉపాధ్యక్షుడు రామయ్య చారి, అడ్డాకుల గోవిందు, మాజీ ఎంపిటిసి దేవదాసు, శివసేన పార్టీ నాయకుడు శంకర్ నాయుడు, మద్దిలేటి, అడ్డాకుల సుధాకర్, బాలు, అడ్డాకుల మణి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జీ వెంకటేష్, తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రామయ్య చారి మాట్లాడుతూ.. గొప్ప నేతను కోల్పోవడంతో కంచుపాడు లో విషాద ఛాయలు అలుముకున్నాయని తెలిపారు. తండ్రి వెంకట్రామిరెడ్డి పేరా ఊరిలో విజ్ఞాన కేంద్రం అవసరానికి శిక్షణ విద్య నైపుణ్య సంబంధం విషయాల్లో సాయం చేయడం తెలిపారు. కంచుపాడు అంటే సురవరం, సురవరం అంటే కంచు పడని తెలుగు రాష్ట్రాల్లో నిలబడం సురవరం సుధాకర్ రెడ్డి కే సాధ్యమైంద న్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యున్నత స్థాయికి ఎదిగిన నడిగడ్డ ముద్దుబిడ్డ సురవరం సుధాకర్ రెడ్డి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ఆ దేవుడు ధైర్యం నింపాలని కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వెల్దండ ఆగస్టు 24 (జనంసాక్షి) :**
వెల్దండ మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 1996-1997 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులందరూ వెల్దండ మండల ఆకృతి గార్డెన్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అనంతరం అందరూ ఒకచోట కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. మండల పరిసర ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా తరలివచ్చారు. సుమారు 29 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం నాడు తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి జంగారెడ్డి రఘు రాములు నరసింహారెడ్డి సుధాకర్ లకు ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ.. అందరం ఇలా ఒక్కచోట చేరడం సంతోషంగా ఉందన్నారు. గురువులు చెప్పిన సూచనలు పాటిస్తూనే ఉన్నత స్థానాల్లో ఉన్నామని అందుకు వారికి రుణపడి ఉంటామని తెలిపారు. చివరగా అంతా గ్రూప్ ఫొటోలు కొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సంజీవ కుమార్ యాదవ్ ఎన్నం శ్రీనివాస్ రెడ్డి పర్వతాలు కిషన్ ప్రసాద్ రావు ఖలీమ్ కిష్టాలు సాయికుమార్ సిహెచ్ వెంకటయ్య పాండు మునీర్ వాజిద్ గోలి శ్రీనివాస్ రెడ్డి అందోజ్ శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.



# చల్లంగా చూడు... మైసమ్మ తల్లి

- ఘనంగా బంగారం మైసమ్మ బోనాలు
- పోతురాజుల విన్యాసాలు
- చిన్నారుల దాండియా ఆటలు











**జడ్చర్ల, ఆగస్టు 24 (జనంసాక్షి):**
అమ్మా మైసమ్మ తల్లి చల్లంగా చూడు మమ్మల్ని అంటూ కావేరమ్మపేట, జడ్చర్ల పట్టణ ప్రజలు ఆదివారం శ్రీ బంగారు మైసమ్మ తల్లికి వైభవంగా బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు బంగారు మైసమ్మకు వైభవంగా బోనాలను సమర్పించి, అమ్మ మైసమ్మ తల్లి నీ కరుణాకటాక్షములు ప్రసాదించి, మమ్మల్ని కాపాడు కల్పవల్లి అంటూ వేడుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అమ్మవారికి పొట్టేళ్లను, నాటు కోళ్లను సమర్పించి తమ భక్తిని చాటుకున్నాను. బోనాల మహోత్సవంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ దొరేపల్లి లక్ష్మి, కౌన్సిలర్లు చైతన్య చౌహాన్, బుక్క మహేష్, ప్రశాంత్ రెడ్డి, కుమ్మరి రాజు, జ్యోతి రెడ్డి, చైతన్య గౌడ్, శశికిరణ్, రమేష్, నాయకులు బుక్క వెంకటేశం, కోనేటి నరసింహులు, గిరమోని పవన్ కుమార్, రామకృష్ణ, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, పాలాది రామ్మోహన్, చంద్రమౌళి, రమేష్ యాదవ్, కృష్ణారెడ్డి, కరాటే శ్రీను, భాస్కర్ రెడ్డి, సాగర్, ప్రనిల్ చందర్ తదితరులు వేరువేరుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. దేవాలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. బోనాల మహోత్సవంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ వద్దు వికారాబాద్ ముద్దు

**- ఉమ్మడి గండేడ్ మండలాల జేఏసీ కార్యవర్గం సమావేశం రెండు మండలాలను వికారాబాద్‌లో జిల్లా కలపాలంటూ 80%యువకులు నాయకుల తీర్మానం**





**మహమ్మదాబాద్ /గండీడ్, ఆగస్టు 24 (జనంసాక్షి) :**
మహ్మదాబాద్ గండీడ్ మండలాలను మహబూబ్ నగర్ జిల్లాలో కలపడంతో రాజకీయంగా అధికంగా ఎన్నో అవస్థలు పడుతున్నమని అందుకు ఈరెండు మండలాలను వికారాబాద్ లో కలపలని రెండు మండలాల జేఏసీ నాయకులు విద్యావంతులు తీర్మానించారు. ఆదివారం నంచర్ల గేట్ పల్లవి ఆటిట్యూర్యంలో జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో కలిపేందుకు ముగ్గు చూపగా 15% మంది ఎక్కడున్నా జిల్లాలో అసెంబ్లీ పార్లమెంట్ ఒకవైపే ఉండాలని తెలుపగా ఐదు శాతం మంది మాత్రం దగ్గరలో ఉన్న మహబూబ్ నగర్ జిల్లాలోని ఉంటేనే బాగుంటుందని ఎక్కడున్నా రెండు మండలాలు కలిసి ఉంటే బాగుంటుందని తెలిపారు. దీంతో రెండు మండలాలకు చెందిన అన్ని పార్టీల నాయకులు సుదీర్ఘంగా చర్చించి అన్ని గ్రామాల ప్రజలు యువకులు,విద్యార్థులు నిర్ణయాలు తీసుకొని ఉద్యమం మొదలు పెడతామని తెలిపారు. త్వరలో సీఎంను కలిసి ఈ సమస్యను వివరించినట్లు వారికి తెలిపారు. మహమ్మదాబాద్ మండల కేంద్రంలో జేఏసీ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మహమ్మదాబాద్ మండలం మహబూబ్ నగర్ జిల్లాలో ఉండేందుకు మండల మండల వాసులు ముగ్గుచూపుతున్నారని తెలిపారు. దగ్గర్లో ఉన్న జిల్లాలను విడిచి రాజకీయ నాయకుల స్వార్థం కోసం పన్నగం పండుతున్నారని తెలిపారు.మహమ్మదాబాద్ మండలం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో మహబూబ్ నగర్ జిల్లాలోని ఉండాలని ఏకగ్రీవంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కే.ఎం.నారాయణ, జితేందర్ రెడ్డి,వెంకట్రాంరెడ్డి,గోపాల్ రెడ్డి,న్యాయవాది ఇ రాములు, ముకుంద,బీసీ సంఘం అధ్యక్షుడు వేణు గౌడ్,పత్తి గోపాల్,తదితరులు పాల్గొన్నారు.